కాలనీ సమస్యలు పరిష్కరించాలి

కీసర : మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని శనివారం ఎలిఫెంట్ కాలనీవాసులు గోధుమకుంట మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఎలిఫెంట్ ఎంక్లేవ్ ఏ బ్లాక్ ప్రసిడెంట్ నాగభూషణం ఆధ్వర్యంలో కలిసి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

అభివృద్ధిలో నంబర్ వన్ నాగారం

నాగారం 5వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 16 :నాగారం మున్సిపాలిటీ అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుస్తుందని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు అరవింద్ కాలనీలో రూ.13 లక్షల 30 వేలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు, ఓల్డ్ విలేజ్‌లో రూ. 3 లక్షలతో చేపట్టిన అంతర్గత మురికి కాలువ పనులు, 18వ వార్డు ఓల్డ్ విలేజ్‌లో రూ. 3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 5వ వార్డు బౌద్ధనగర్‌లో రూ.5 లక్షలతో పార్కు ప్రహరీని చైర్మన్ ప్రారంభించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు అన్నంరాజు లావణ్య, సుర్వి శ్రీనివాస్ గౌడ్, పంగ హరిబాబు,నాయకులు శ్రీనివాస్,బిక్షపతి, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి..

అంగన్‌వాడీల్లో పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించాలని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పౌష్టిక ఆహారంపై పిల్లలకు, బాలింతలకు అవగాహన కల్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి

అలియాబాద్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీటీసీ అనితలాలయ్య

శామీర్‌పేట, మార్చి 16: గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ అన్నారు. అలియాబాద్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కనుకల లింగం, ముద్దం సంజీవరెడ్డి, గుదే కుమార్, గౌరారం రమేశ్, బట్టు నాగరాజు, నరేష్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం: కార్పొరేటర్

ఆర్‌కేనగర్‌లో నాలా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మార్చి 16: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం ఆర్‌కే నగర్‌లో రూ.25 లక్షలతో జరుగుతున్న నాలా, సీసీ రోడ్డు నిర్మాణపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, కృష్ణ, ఉపేందర్, శ్యామ్, రవి, సుబ్బారావు, చైతన్య, శ్రీకాంత్, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

అటెండర్ అదృశ్యం

ధనలక్ష్మి(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 16: మహిళా అటెండర్ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ శాంతినగర్‌కాలనీలో ధనలక్ష్మి (47) వాటర్ బోర్డులో అటెండర్‌గా పని చేస్తుంది. ఈనెల 10న స్నేహితుడిని కలువడానికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి: ఏఎస్‌రావునగర్ డివిజన్ రాధిక చౌరస్తాలో ..

కాప్రా తహసీల్ కార్యాలయం చౌరస్తా వద్ద మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్‌శ్రేణులు

మేడ్చల్ పట్టణంలో 44వ జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన జరుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్‌లో నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ నేతలు అరిటికాయల భాస్కర్ ముదిరాజ్, అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి

అరెస్టు అప్రజాస్వామికం

- భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- మోదీ,ఈడీ దిష్టిబొమ్మలు దహనం
- పలు చోట్ల ధర్నా, నిరసనలు

నాగారంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మేడ్చల్ /ఘట్‌కేసర్ / మేడ్చల్ కలెక్టరేట్ / పీర్జాదిగూడ/ జవహర్‌నగర్, జోన్ బృందం, మార్చి 16: దర్యాప్తు సంస్థలు కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థలుగా మారాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కక్ష సాధింపుతోనే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కవిత అరెస్ట్‌కు నిరసనగా శనివారం మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు నిర్వహించారు. రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను కక్ష సాధింపునకు వినియోగించుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ బెదరదని, న్యాయం పోరాటం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ కవితకు క్లీన్ చిట్ దొరుకుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కేడీ కలిసి నడిపిస్తున్న డ్రామాలను ప్రజలకు అర్థం చేసుకుంటున్నారన్నారు. త్వరలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మేడ్చల్ పట్టణంలో 44వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నిసరసన కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, వైఎస్ ఎంపీపీ వెంకటేశ్, సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **పీర్జాదిగూడ :**కార్పొరేషన్ పరిధిలో మేయర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ జాతీయ రహదారి పై పార్టీ శ్రేణులు మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మహి ళా నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.
- నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. నాయకులు అంజయ్యగౌడ్,అనంత్‌రెడ్డి,రాజు,శ్రీనివాస్, చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్, కె.సుధాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆదాంషఫీ, నరేందర్ రెడ్డి, విజయభాస్కర్, నాగేందర్, నాగరాజు,పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

- అన్నోజిగూడలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు హరిప్రసాద్‌రావు, సాయిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- **జవహర్‌నగర్:** జవహర్‌నగర్ ప్రధాన చౌరస్తాలో పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రోడ్డు బైఠాయించి నిరసన తెలిపారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లలితాయాదవ్, నాయకులు రాజశేఖర్, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌చారి, బాల్‌రాజ్, సిద్ధులుయాదవ్, రమేష్‌చారి, ప్రసాద్‌గౌడ్,నర్సింహయాదవ్ ఉన్నారు.
- **ఉప్పల్‌జోన్:** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమా లు చేపట్టారు. నియోజకవర్గంలోని చిలుకానగర్, నాచారం, ఉప్పల్, రామంతాపూర్, మల్లాపూర్, కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, హెచ్‌బీ కాలనీ, కాప్రా ప్రాంతాలలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా కేంద్రప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు ప్రాంతాలలో జరిగిన నిరసన కార్యక్రమాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై, ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం, మోడి దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నేతలు, జాగృతి నేతలు ఉన్నారు.

పీర్జాదిగూడ వరంగల్ జాతీయ రహదారిలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు

- **చర్లపల్లి:** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, కనకరాజుగౌడ్, గిరిబాబు, అనిల్ ముదిరాజ్, కొల నరేశ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్ రాధిక చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్‌శిరీషారెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి కుమారస్వామి, నాయకులు మణెమ్మ, బాల్‌రాజు, లక్ష్మీనారాయణ, శిరీషారెడ్డి,రహీం, సత్యనారాయణ, రమాదేవి, ఆనంద్‌చారి, రాజు, మాట్లగిరి, మొగులయ్య, రాజు, యాకయ్య,శ్రీను, శ్రీను, మురళిపంతులు, సతెమ్మ,నర్సింహ పంతులు, ప్రకాశ్, ఉపేందర్, దుర్గా, సరిత, రాజిరెడ్డి తదితరులు
- రామంతాపూర్: కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం రామంతాపూర్ ప్రధాన రహదారిలో మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంతకు ముందు దిష్టిబొమ్మను దగహనం చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ముస్తా క్, సంపత్‌రావు,నర్సింగ్ రావు,శ్రీనివాస్‌రెడ్డి,పవన్‌కుమార్,శంకర్, శ్రీకాంత్‌గౌడ్,రమేశ్, మురళి,మనీశ్,మహేందర్,వనంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్,ఆనంద్ కుమార్, రవి, మున్నా,స్వప్నా,కుర్నా లక్ష్మి,విజయలక్ష్మి, సబిత తదితరులు పాల్గొన్నారు.
- కాప్రా: కాప్రాడివిజన్ బీఆర్ఎస్ నాయకులు తహసీల్ కార్యాలయం చౌరస్తావద్ద ధర్నా నిర్వహించి మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.కే.బద్రుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఎన్.మహేశ్, కొండల్‌గౌడ్, కుమార్, నవీన్ గౌడ్, గిల్బర్ట్, టవెంకటేశ్, వెంకటేశ్, సుశీల్‌కుమార్, గణేశ్, శ్రీనివాస్, ఇందిర,శివకుమార్‌పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం చట్ట వ్యతిరేకమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడంతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీతరాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, జేపీసీ వెంకన్న, అంజయ్య, రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి,ఢిల్లీ పరమేష్, జీకే హన్మంతరావు, సుధాకర్‌శర్మ, అమీనుద్దీన్, దినేష్, ఖలీల్, రమేష్, ఇబ్రహీం, చిన్నాయాదవ్, మధుసూదన్ రెడ్డి, సతీష్, ఉపేందర్, మల్లేష్‌గౌడ్, శోభన్, సతీష్, శేఖర్‌గౌడ్,బాలకృష్ణగుప్త, అరుణ్, ప్రసాద్, వాసు, గణేష్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్: అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

రామంతాపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేస్తున్న పార్టీ శ్రేణులు

మల్లాపూర్: నాచారంలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, నేతలు

ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి: సీపీ

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ తరుణ్ జోషి

ఉప్పల్/నేరేడ్‌మెట్, మార్చి 16: స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి సిబ్బందికి సూచించారు. శనివారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్, నాచారం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా, ధైర్యాన్నిచ్చేలా పోలీస్ విచారణ నిర్వహించాలన్నారు. సమస్యలను, స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. తనిఖీల్లో మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి ఏసీపీ, నాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పౌరసత్వ సవరణ చట్టంపై అవగాహన

చర్లపల్లి, మార్చి 16:తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం పౌరసత్వ సవరణ చట్టం అంశంపై ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. సీఏఏ అంశంపై పలువురు వక్తలు పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతపరంగా ఓట్లను పొందేందుకు కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చిందని, గతంలో 2019లో చట్టం చేసినప్పటికి పెద్ద ఎత్తున ఆందోళనలు జరగడంతో వెనక్కి తగ్గి నేడు ఓట్ల కోసమే సీఏఏను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో కేంద్రం గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్చ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

ఘనంగా మహాలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాలు

అల్వాల్‌లోని శ్రీ మహాలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మల్కాజిగిరి, మార్చి 16: శ్రీ మహలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం అల్వాల్‌లోని శ్రీ మహలక్ష్మి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా విశేష చండీ యాగం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి మమత, సూర్యప్రకాష్‌రెడ్డి, సుధాకర్, సుబ్రహ్మణ్యం, అర్జున్‌రావు, మనోజ్, రమేశ్ పాల్గొన్నారు.

పార్కుల ఏర్పాటుకు చర్యలు

చర్లపల్లి, మార్చి 16 : చర్లపల్లి డివిజన్ పరిధిలో మరిన్ని పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, పార్కులను సద్వినియోగం చేసుకొవాలని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఈసీనగర్‌లో 1.45లక్షలతో చేపట్టిన పార్కును కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక యుగంలో పార్కును ప్రతి ఒక్కరు ఉపయోగించుకునే విధంగా నిర్మించామన్నారు. డివిజన్‌లోని శిథిలావస్థకు చెరుకున్న పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సమగ్రి పంపిణీ

శామీర్‌పేట, మార్చి 16: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో, పల్లవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మల్క యశస్వి అన్నారు. ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మాపూర్ ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు శనివారం పరీక్ష సమగ్రిని పంపిణీ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మల్లాపూర్, మార్చి 16: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ నాయీ బ్రాహ్మణ సంఘం రిజి. నెం.159/2024 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా యు. సాయికుమార్, కార్యదర్శిగా బాల్‌రాజ్, ఉపాధ్యక్షునిగా సాయికుమార్, నగేశ్, కోశాధికారిగా బాలకిషన్, జాయింట్ సెక్రటరీలుగా అశోక్, మణికిరణ్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతు నాయీ బ్రాహ్మణ సంఘం సంక్షేమం కోసం ప్రజా ప్రతి నిధులు, అధికారులతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

జోనల్ కమిషనర్‌కు వినతి

రామంతాపూర్,మార్చి 16: రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుందరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే మంజూరై శంకుస్థాపన చేసిన పనులు పూర్తి చేయాలని కోరారు. పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

CAUTION NOTICE

The General publics are hereby informed that my client Savio D'Souza states that my client's mother Late Smt. Alda D'Souza w/o Late Aloysious J D'Souza residents of Bangalore is the owner and possessor of the property, bearing plots nos. 53 and 55, admeasuring 500 square yards each forming part of Sy.No.99, situated at Mallapur Village, Datterayanagar (Hyderabad east), presently Uppal Mandal, Medchal MALKAJGIRI District having purchased through registered sale deeds in the year 1968 and is in possession of the same to this date. It has come to knowledge that one ChhabinaMolla w/o Siddarth, D/o AyepMolla by falsely claiming to be the daughter of Late Alda D souza fabricated and created bogus and fake death certificate of my client 's mother Late Alda D Souza and alienated the said plot to one SurviSrinivasGoud, and said Srinivasgoud basing on the fabricated documents alienated the above said plots to M/ V.K.Infra Developers, represented by Vipin Kumar Agarwal, and Sri AkshayAlagani, S/o. SRI. UdayAlagani, my client suspects that the above persons are hand in glove with each other and making all efforts to obtain loan on the said fraudulent documents and make efforts to alienate and interfere with my possession of the above plots by misleading the general public to knock away the above said property, since my clients is resident of Bangalore, having come to know about the same my client has already lodged a complaint to the concern police station and got registered a case against the above said persons in Cr.139/2024 and also filed a civil suit for an injunction in OS No. 171 OF 2024 on file of V Junior Civil Judge, Medchal and Malkajgiri District at L.B.Nagar. Therefore the general public and the financial Institutions are hereby cautioned by way of this caution notice, not to deal or purchase the above said property, or sanction any loan by accepting the title deeds of the above said property of my clients, and if any person or persons or financial institutions doing it so, in-spite of this caution notice, they will be doing at their own cost and risk.

Sd/- P. RAMACHANDRAN
Advocate
Office: Flat No.6, 2nd Floor, Dharam Apartments,
Opp: Begumpet Post office, Begumpet, Hyderabad-500016.
Ph: 9848257678
E-mail :ramachandran_prc@yahoo.co.in

డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం: ఎమ్మెల్యే

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోర్‌వెల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్, మార్చి 16: వినాయకనగర్ డివిజన్ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో జలశక్తి మంత్రిత్వశాఖ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బోర్‌వెల్ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో తాగునీటి సమస్య, బాత్‌రూమ్స్ తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ బండిరాజు, అధ్యాపకులు శ్రీనివాస్, బ్రిజేష్, రమేష్, చంద్రయ్య, గుణాకర్ మల్లికా, మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, రాముయాదవ్, జీకే హన్మంతరావు, ఖలీల్, మధుసూదన్‌రెడ్డి, ఢిల్లీ రమేష్, జోలి రమేష్, శోభన్, మల్లేష్ గౌడ్, ఇబ్రహీం, మారుతి ప్రసాద్, బాలకృష్ణ, వాసు, అరుణ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డల పెండ్లికి అండగా ఉంటాం..

మల్కాజిగిరి: ఆడబిడ్డల పెండ్లిలకు ఆర్థికంగా అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ మండల కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ విశ్వనాథ్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, లడ్డు, నరేందర్‌రెడ్డి, రమేష్, నర్సింగరావు, మల్లేష్‌గౌడ్, శోభన్, శ్రీధర్, జావేద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం..

చర్లపల్లి, మార్చి 16: నియోజకవర్గ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్‌లో తెలంగాణ దశాబ్ది పార్కు పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

రామంతాపూర్: రామంతాపూర్ రజక సేవాసంఘంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కష్టపడి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగమయ్య,కమిటీ సభ్యులు ,మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,సూరంశంకర్,చాంద్‌పాష,బోసాని పవన్‌కుమార్,మద్దూరి శ్రీనివాస్,పాలకూర శ్రీకాంత్‌గౌడ్,రత్నం,ఆనంద్,ఆపిల్‌శీను,మహిళానాయకురాళ్లు స్వప్నా,కుర్నా లక్ష్మి,సబితా, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి డివిజన్ ఈసీనగర్‌లో పార్కు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

నిధుల మంజూరుపై హర్షం

కాప్రా, మార్చి 16: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ద్వారా ఉప్పల్ అభివృద్ధి కోసం డివిజన్‌కు రూ.కోటి చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. శనివారం కాప్రాడివిజన్‌లో స్వర్ణరాజు మాట్లాడుతూ కాప్రాడివిజన్‌కు కేటాయించిన రూ.కోటి ప్రత్యేక నిధులతో గాంధీనగర్‌లో రూ. 28లక్షలతో కమ్యూనిటీహాలు, అరుళ్ కాలనీ, వినాయక్‌నగర్ కాలనీల్లో రూ. 30లక్షల చొప్పున సీసీ రోడ్డు పనులు, ఛత్రపతి శివాజీనగర్ కాలనీలో రూ.12లక్షలతో పార్కు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు కార్పొరేటర్ స్వర్ణరాజు తెలిపారు. డివిజన్లలో పలు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డికి, కార్పొరేటర్ స్వర్ణరాజులకు ఆయాకాలనీలవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత

మేడ్చల్, మార్చి16: నీటి సంరక్షణ అందరి బాధ్యత అని వక్తలు పిలుపునిచ్చారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నైబరహుడ్‌లో నైబర్‌హుడ్ కమ్యూనిటీ, లియో యువ లయన్స్ క్లబ్‌తో కలిసి నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇంటింటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవగాహన ప్రదర్శన నిర్వహించి, సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో నైబర్‌హుడ్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, లియో యువ లయన్స్ క్లబ్ సలహాదారు డాక్టర్ తులసి, నైబర్‌హుడ్ వాసులు పాల్గొన్నారు.

కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు

రామంతాపూర్,మార్చి: రామంతాపూర్‌లో కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరైనట్లు ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందమూల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.రామంతాపూర్ అంబేద్కర్ సేవా సంఘం భవనానికి రూ.55 లక్షలు,గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ రూ.30 లక్షలు,రామంతాపూర్ రజక సేవాసంఘానికి, శారదానగర్ కమ్యూనిటీ హాల్ రూ.45 లక్షలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రాలను కాలనీవాసులకు ఆయన శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తోఫిక్, మురళీగౌడ్,రఫిక్, గిరిబాబు,శ్రీకాంత్, జలీల్ పాష, పాల్గొన్నారు.

మల్లారెడ్డి కళాశాలలో వైద్య శిబిరం

మేడ్చల్, మార్చి 16: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయం సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ మాధవీలత ప్రారంభించారు. విద్యార్థులకు, అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పవన్‌కుమార్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.